తెలుగు దినపత్రిక

సూర్యోదయ వార్త

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 27 | గురువారం 22.10. 2026 | పేజీలు :4 | వెల: 2



'పురుషాధిక్య వర్గం'గా ఆర్ఎస్ఎస్

మహిళలను పురుషుల ఆస్తిగా చూసే ఆర్ఎస్ఎస్‌తో నా పోరాటం ఆగదు!

- నేను శివశక్తిని నమ్ముతా.. ఆర్ఎస్ఎస్‌తో పోరాడటం ఆనందం: రాహుల్ గాంధీ


"ఆర్ఎస్ఎస్ అనేది కేవలం పురుషులతో కూడిన, రాజ్యాంగ వ్యతిరేక సంస్థ. మహిళలు పురుషుల ఆస్తి అని అది నమ్ముతుంది," అని రాహుల్ గాంధీ 'ఎక్స్' ప్లాట్‌ఫామ్‌లో పోస్ట్ చేశారు. ఆర్ఎస్ఎస్‌తో పోరాడటం తనకు ఆనందాన్నిస్తుందని చెప్పారు.

సమాజాన్ని చీల్చేవారే దేశ శత్రువులు

భారతీయ సంస్కృతిని ద్వేషించే శక్తులపై ఐక్యంగా పోరాడాలి

- 'దేశమే ప్రథమం' అనే సంకల్పంతో ముందుకు సాగాలి
- ఢిల్లీ రావణ దహన వేడుకల్లో ప్రధాని మోదీ పిలుపు

సమాజంలో విభేదాలు సృష్టించే వ్యక్తులు, దేశ గౌరవాన్ని దెబ్బతీసే శక్తులు, భారతీయ సంస్కృతిని ద్వేషించే మనస్తత్వం ఉన్నవారిని దేశ శత్రువులుగా గుర్తించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. అలాంటి శక్తులను దీటుగా ఎదుర్కొనేందుకు ప్రజలంతా ఐక్యంగా నిలవాలని, 'దేశమే ప్రథమం' అనే సంకల్పంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.



ఈ నెల 27 నుంచి ఎంపీ ఈటల పాదయాత్ర

హైదరాబాద్ సూర్యోదయ వార్త



: జవహర్ నగర్ డంప్‌యార్డును జనావాసాలకు దూరంగా తరలించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. డంప్ యార్డు నుంచి వెలువడుతున్న మీథేన్ గ్యాస్‌తో పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 23న జవహర్ నగర్ బాధితులతో సమావేశం, 25న పర్యావరణ వేత్తలు, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 27 నుంచి డంప్ యార్డుకు వ్యతిరేకంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు వెల్లడించారు. చెత్త నిర్వహణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు.

రేపు కొడంగల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ సూర్యోదయ వార్త



సీఎం రేవంత్ రెడ్డి రేపు కొడంగల్ పర్యటనకు వెళ్లనున్నారు. కొడంగల్‌లో స్థానికులు, ముఖ్య నాయకులకు దసరా శుభాకాంక్షలు తెలిపేందుకు ఆయన అందుబాటులో ఉండనున్నారు. ప్రస్తుతం ఆయన కర్నాటకలోని మైసూరులో జరిగే దసరా ఉత్సవాల కోసం వెళ్లగా.. రేపు ఉదయం 10 గంటలకు అక్కడ నుండి హైదరాబాద్ చేరుకుంటారు. అనంతరం బేగంపేట విమానాశ్రయం నుంచి నేరుగా రవీంద్ర భారతిలో "శ్రీ పండుగ సాయన్న ముదిరాజ్" జయంతి కార్యక్రమానికి హాజరుకానున్నారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణానికి చేరుకుంటారు. సాయంత్రం 4 గంటలకు కొడంగల్ నుండి బయలుదేరి తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు. ఇక రేవంత్ రెడ్డి సీఎంగా తన మొదటి దసరా పండుగను సైతం కొడంగల్ లో, తన స్వగ్రామంలోనే జరుపుకున్నారు. దీంతో పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు వచ్చి ఆయనను కలుసుకున్నారు.

మీరు ఒంటరి కాదు.. మేమున్నాం!

గోషామహల్ పోలీసు స్మారక పరేడ్‌లో అమరులకు సీఎం ఘన నివాళి

అమరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

- కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ వరకు ఎక్స్‌గ్రేషియాను తమ ప్రభుత్వమే కోటికి పెంచిందని వెల్లడి
- హోంగార్డుల పరిహారం సైతం రూ.10 లక్షలకు పెంచాలని తాజాగా డీజీపీకి ఆదేశాలు
- 2028 నాటికి పోలీస్ శాఖలో అన్ని ఖాళీల భర్తీకి ముఖ్యమంత్రి హామీ



సమాజం కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివని, వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం గోషామహల్ స్టేడియంలో జరిగిన స్మారక పరేడ్‌లో డీజీపీ సీవీ ఆనంద్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు.

వివరాలు 2లో..

మైసూరు దసరాలో సీఎం రేవంత్!

జంబూ సవారిని వీక్షించిన ముఖ్యమంత్రి

బంగారు అంబారీలో చాముండేశ్వరి దర్శనం

2



ఇండీ కూటమి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడతాం

హైదరాబాద్: కాంగ్రెస్, సీజేపీ నేతృత్వంలో జరుగుతున్న నిరసనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని రాజ్యసభ సభ్యులు, భాజపా నేత డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. న్యాయస్థానాలు, రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేస్తూ.. అరాచకత్వానికి తెరలేపుతూ.. రాహుల్ గాంధీ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. అధికారమే ముఖ్యం.. దేశం ఏమైనా ఫర్వాలేదనే ధోరణిలో రాహుల్ గాంధీ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బుధవారం ఎంపీ లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. ఇండీ కూటమి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు భాజపా అక్టోబర్ 23 నుంచి నవంబర్ 5 వరకు దేశవ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టనుందని తెలిపారు.

"నిరసనల పేరుతో చట్టాన్ని ఉల్లంఘించి, ఆధారరహిత ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. వాస్తవాల ఆధారంగా ఎవరైనా విమర్శలు చేయొచ్చు. బట్టకాల్చి మీద వేసే చందంగా వ్యవహరిస్తున్న తీరును దేశ ప్రజలు, ముఖ్యంగా యువత గమనించాలి. విదేశీ ఫండింగ్ ద్వారా దేశంలో అరాచకాన్ని సృష్టించే ప్రయత్నం జరుగుతోంది. ప్రజల తీర్పును అపహాస్యం చేసేలా మాట్లాడటం సరికాదు. 'సర్'తో ఓట్లను ప్రక్షాళన చేస్తే విపక్షాలకు వచ్చిన సమస్యేంటీ? చనిపోయిన వారికీ ఓటు ఉండాలా? ఎన్నికల సంఘం స్పష్టత ఇచ్చినా 13 కోట్ల ఓట్లు చేర్చాలంటూ రాహుల్ గాంధీ వితండవాదం చేస్తున్నారు. తొలగించిన ఓట్లపై ఆధారాలు చూపించాలంటే రాహుల్ గాంధీ తోకముడిచారు. కాంగ్రెస్ గెలిస్తే ఎన్నికల ప్రక్రియ మంచిగా ఉన్నట్లు.. ఓడిపోతే ఎన్నికల సంఘం, ఈవీఎంలదే తప్పు అన్నట్లు మాట్లాడటం సరికాదు. సిద్ధం చేసింది.

మంత్రి కాన్వాయ్ అడ్డగింత!



- జైపూర్ మండలం కుందారంలో ఉద్రిక్తత
- సాగునీరు, కరెంట్ కోసం రైతుల ఆందోళన

3

- మంత్రి వివేక్ కాన్వాయ్ అడ్డుకున్న అన్నదాతలు

చెన్నూరు నియోజకవర్గం జైపూర్ మండలం కుందారం గ్రామంలో సోమవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. సాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌ను స్థానిక రైతులు అడ్డుకున్నారు.

పోలీసు అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

హైదరాబాద్ సూర్యోదయ వార్త



జాతీయ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. దేశ ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బంది ధైర్యసాహసాలు, అంకితభావం, సేవానిరతిని స్మరించుకున్నారు. వారి త్యాగాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లాను లోక్‌భవన్‌లో పలువురు ప్రముఖులు బుధవారం కలిశారు. తెలంగాణ శాసనసభ కార్యదర్శి రెండ్ల తిరుపతి, హైదరాబాద్‌లోని మాతా అమృతానం దమయి మఠానికి చెందిన స్వామి అమృతపుత్ర నందపురి, తెలంగాణ ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ గవర్నర్‌ను వేర్వేరుగా కలిసి మాట్లాడారు. ఈ నెల 22 వ తేదీన కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా శుభాకాంక్షలు తెలియజేశారు.

తెలంగాణ ప్రజల తరఫున, తన తరఫున ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. లక్ష్మీనరసింహస్వామి దివ్య ఆశీస్సులతో అమిత్ షా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, దేశ సేవలో మరింత శక్తిసామర్థ్యాలతో కొనసాగాలని గవర్నర్ ఆకాంక్షించారు. అమిత్ షా సమర్థవంతమైన, దార్శనిక నాయకత్వంలో దేశం అభివృద్ధి, ప్రగతి, సుసంపన్నత దిశగా మరింత పురోగమించాలని ప్రార్థించారు.



వకుళాభరణం రచనా కృషికి ప్రశంస!

గవర్నర్‌ను కలిసిన బీసీ కమిషన్ మాజీ చైర్మన్

తాను రచించిన పుస్తకాల అందజేత

9వ రోజుకు చేరిన నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమ్మె...



ములుగు. అక్టోబర్ 21 (సూర్యదయ వార్త. ములుగు ప్రతినిధి)

దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ కోరుతూ నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం నాటికి 9వ రోజుకు చేరుకుంది. ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ఉద్యోగులు ధర్నా చేస్తున్నారు. తమ డిమాండ్ల పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇచ్చేవరకు సమ్మె విరమించేది లేదు అని స్పష్టం చేశారు. దీంతో ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న పల్లె దవఖా నల్లో వైద్య సేవలు అంతరాయం ఏర్పడుతుంది..

భక్తిశ్రద్ధలతో దుర్గామాత విగ్రహాల నిమజ్జనం...!

- మంగపేట మండల కేంద్రంలో ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు..
- గోదావరిలో దుర్గామాత అమ్మవార్ల నిమజ్జనం..
- మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి ఆధ్వర్యంలో పోలీసుల భారీ బందోబస్తు ..





మంగపేట. ములుగు జిల్లా అక్టోబర్ 21(సూర్యోదయ వార్త.)

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని. బోర్ నర్సాపురం. తిమ్మంపేట. మంగపేట. మల్లూరు. కొత్త మల్లూరు. రమణక్కపేట. పలు గ్రామాల్లో దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పలు ఆలయాలు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల్లో ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహాల వద్ద బుధవారం ఉదయం దుర్గామాత అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి పవిత్ర గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. భక్తులు భక్తి ప్రవత్తుల తో పాల్గొని అమ్మవారికి వీడ్కోలు పలికారు. విగ్రహాల ఊరేగింపు నిమజ్జనం కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు వేసుకోకుండా మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి ఆధ్వర్యంలో పోలీసులు తగిన భద్రతా చర్యలు చేపట్టారు.

రామప్ప ఆలయంలో పర్యాటకుల సందడి..



ములుగు. అక్టోబర్ 21- (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న రామప్ప ఆలయంలో బుధవారం దసరా పండుగ సందర్భంగా సొంత గ్రామాలకు వచ్చినవారు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాన్ని సందర్శిస్తున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం పర్యాటకులతో సందడిగా మారింది. సందర్శకులు చారిత్రక ఆలయ శిల్పకలను తిలకిస్తూ ఆనందంగా గడుపుతున్నారు. యునెస్కో గుర్తింపు పొందిన ఈ చారిత్రక ఆలయాన్ని సందర్శించేందుకు స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివస్తున్నారు...



గుమ్మడిదొడ్డిలో ఘనంగా ఆదివాసీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం..

విద్య, ఉద్యోగాలు, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఘన సన్మానం.

వాజేడు, అక్టోబర్ 21(సూర్యోదయ వార్త):

ములుగు జిల్లా వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆదివాసీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ బొదెబోయిన సాంబశివరావు హాజరయ్యారు. గుమ్మడిదొడ్డి గ్రామ సర్పంచ్ బొదెబోయిన భారత్ కుమార్, ఇరుప బాలాజీ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ సమ్మేళనం ప్రధాన ఉద్దేశం విద్య, ఉద్యోగాలు, క్రీడా రంగాల్లో ప్రతిభ కనబరిచిన ఆదివాసీ యువతను ప్రోత్సహించడం, వారి విజయాలను గుర్తించి సన్మానించడం. ఈ సందర్భంగా ఉన్నత విద్యలో సీట్లు సాధించిన విద్యార్థులు, నూతనంగా ఉద్యోగాలు పొందినవారు, పదోన్నతులు పొందిన ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఎంబీబీఎస్, ఐఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీ పరిధిలోని సుందర్యం కాలనీ గ్రామానికి చెందిన జేజ్జిరి సుధాకర్ కుమార్తె





కారుణ్య ఎంబీబీఎస్ సీటు సాధించగా, మోడెం జనార్దన్ కుమారుడు మోడెం ఉజ్జ్వల్ ఎంబీబీఎస్ సీటు సాధించారు. అలాగే పాయం సాయితేజ ఐఐటీ సీటు సాధించి ప్రతిభ చాటారు. వీరిని కార్యక్రమంలో అభినందించి సన్మానించారునూతన ఉద్యోగులకు, పదోన్నతి పొందిన ఉద్యోగులకు గౌరవంనూతనంగా ఉద్యోగాలు పొందిన ఇర్ప రజినీకాంత్ (ల్యాబ్ టెక్నీషియన్, ఏటూరునాగారం), కుడుముల కిరణ్ (ల్యాబ్ టెక్నీషియన్, కన్నాయిగూడెం), ఇర్ప అనూష (అసిస్టెంట్ ఇంజనీర్, పంచాయతీరాజ్ డెవలప్‌మెంట్, హైదరాబాద్), బొదెబోయిన నర్సింహా (బీఎస్ఎఫ్)లను సన్మానించారు. అలాగే ఏఎస్ఐగా పదోన్నతి పొందిన జేజ్జిరి ఆంజనేయులును ఘనంగా సత్కరించారు .యువతకు డాక్టర్ సాంబశివరావు సూచనలుఈ సందర్భంగా డాక్టర్ బొదెబోయిన సాంబశివరావు యువతకు విద్య, ఆరోగ్యం ప్రాముఖ్యతను వివరిస్తూ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, ఉద్యోగాలు, క్రీడా రంగాల్లో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఆదివాసీ యువత తమ ప్రతిభను గుర్తించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇర్ప రామారావు, సుధాకర్, వార్డు సభ్యుడు పద్దం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. సమ్మేళనం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది...

కమలాపురంలో వైభవంగా దుర్గామాత శోభాయాత్ర..

మంగపేట , అక్టోబర్ 21 (సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురంలోని చారిత్రక శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా ఆలయం 21వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా కొలువై ఉన్న దుర్గామాత ఊరేగింపు (శోభాయాత్ర) బుధవారం కనులపండువగా జరిగింది. ఈ ఏడాది నవరాత్రి వేడుకలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ప్రతి ఏటా జరిగే ఉత్సవాల కంటే భిన్నంగా, ఈసారి అమ్మవారు వివిధ రూపాలు మరియు విశేష వేషధారణలతో భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. ప్రత్యేక అలంకరణలతో దీప్తివంతంగా వెలిగిపోతున్న దుర్గామాత





ప్రతిమలను ప్రధాన వీధుల గుండా ఘనంగా ఊరేగించారు.భక్తుల కోలాహలం, మంగళవాయిద్యాల చప్పుళ్ళు, సాంస్కృతిక ప్రదర్శనల నడుమ ఈ శోభాయాత్ర సాగింది. ఊరేగింపు సాగినంత సేపు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలతో కమలాపురం గ్రామమంతా భక్తిభావంతో పులకించిపోయింది.ఈ వేడుకను మంగపేట మండల పోలీస్ వారు కమిటీ వారు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకొన్నారు..

నిరుపేదలకు దోమతెరలు.. దుస్తులు పంపిణీ..!

జనసిస్ గ్లోబల్ మిషన్ సంస్థ వారి ఆధ్వర్యంలో చేయూత..

- ములుగు. తాడ్వాయి. అక్టోబర్ 21(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

– ములుగు జిల్లా కేంద్రంలో పలు గ్రామాల్లో బుధవారం రేకులగూడెం, ప్రాజెక్టునగర్, పోశమ్మ గూడెం, ఉమేష్ చంద్ర నగర్, తోక గూడెం గ్రామాలలో జెనిసిస్ గ్లోబల్ మిషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ వ్యవస్థాపకులు పాస్టర్ జాన్సన్ ద్వారా దోమతెరలు స్నాక్స్ మరియు దుస్తులను పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా గ్లోబల్ జెనెసిస్ గ్లోబల్ మిషన్ వ్యవస్థాపకులు జాన్సన్ – మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలో విద్యకు, కనీస అవసరాలకు దూరంగా ఉన్న గ్రామాలలో సేవ చేయడము,వారికి నిత్యవసరాలు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు..





విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకొని మీరు కూడా సహాయం చేసే స్థాయికి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రేగుల గూడెం హెడ్మాస్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ జెనెసిస్ గ్లోబల్ సంస్థ వారు తమ పాఠశాల కు గ్రామానికి వచ్చి ఇలా దోమ తెరలు, దుస్తులు ఇవ్వడం పట్ల పాస్టర్ జాన్సన్ కు , సహకరించిన కమలాపురం హెచ్ఎం గడ్డి శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమం లొ జెనెసిస్ గ్లోబల్ మిషన్ సంస్థ వ్యవస్థాపకులు పాస్టర్ జాన్సన్ మరియు ప్రతినిధులు తామస్, మనోజ్, దిలబర్ట్, జేమ్స్, హెచ్ఎం ప్రేమ్ కుమార్,గ్రామ ప్రజలు మడకం దేవ, కోరం పాపయ్య, చింతకింది చంద్రయ్య, మడకం భీమయ్య, మడవి గంగయ్యమరియు విద్యార్థులు పాల్గొన్నారు..

గుమ్మడిదొడ్డి సర్పంచ్ భరత్ కుమార్‌కు ఘన సన్మానం..

వాజేడు. ములుగు జిల్లా. అక్టోబర్ 21(సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీ సర్పంచ్ బోదేబోయిన భరత్ కుమార్ ను గుమ్మడిదొడ్డి ఆడబిడ్డల సాంప్రదాయ పువ్వుల పండగ దసరా సందర్భంగా భరత్ కుమార్ సర్పంచ్ చేసిన సేవలు మొదటి సంవత్సరం ముగించుకొని దసరా ఉత్సవాల్లో పాల్గొన్నందుకు గుమ్మడి దొడ్డి గ్రామపంచాయతీ ఆడబిడ్డలు సాలవుతో సత్కరించే సన్మానం



చేయడం జరిగింది.

వెంకటాపురంలో పండగపూట విషాదం..

రెండు రోజుల క్రితం చెరువులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం...

వెంకటాపురం. నూగూరు. అక్టోబర్ 21(సూర్యోదయ వార్త.)



ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో పండగ పూట విషాదం చోటు చేసుకుంది. బతుకమ్మ పూలు సేకరించేందుకు నూగూరు వెంకటాపురం మధ్య ఉన్న బోడి చెరువు కు వెళ్లి న బద్ది వెంకటే శ్వర్లు(50) ప్రమాదశాత్తు చెరువులో పడి గల్లంత య్యారు. రెండు రోజుల తర్వాత బుధవారం ఉదయం ఆయన మృతదేహం లభ్యం అయింది. పండగ వేళ ఈ ఘటన జరగడంతో కుటుంబ సభ్యులు. స్థానికులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. వెంకటేశ్వర్లు మృతితో కుటుంబం లో విషాద ఛాయలు అలుముకున్నాయి..



జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా..!

తెలంగాణ. పంచాయతీరాజ్. శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి. ధనసరి అనసూయ సీతక్క

ములుగు. అక్టోబర్ 21(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

జర్నలిస్టుల సంక్షేమానికి సహకారం అందిస్తానని మంత్రి సీతక్క తెలిపారు. బుధవారం తెలంగాణ జర్నలిస్టుల సంఘం (టీజేఏ) నాయకులు క్యాంపు కార్యాలయంలో ఆమెకు జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ. ప్రజాస్వామ్యానికే జర్నలిస్టులు నాలుగు స్తంభాలాంటివారని పేర్కొన్నారు. వారికి ఆరోగ్య భీమా. ఇళ్ల స్థలాలు. సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యం కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. నూతన కమిటీని అభినందించారు..



మొక్కలను సంరక్షించాలి...

ఏటూరు నాగారం సర్పంచ్. కాకులమర్రి శ్రీలత..

ఏటూరు నాగారం. అక్టోబర్ 21(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

– ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని బుధవారం జంపన్న వాగు కరకట్ట వద్ద సర్పంచ్ కాకులమర్రి శ్రీలత ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు గ్రామంలో పచ్చదనం పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాటిన మొక్కలను బాధ్యతగా సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్. వార్డు సభ్యులు. పంచాయతీ కార్యదర్శి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి వృద్ధురాలి హత్య

హుజూర్‌నగర్ టౌన్ : వృద్ధురాలు హత్యకు గురైన ఘటన సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ వెనుక వీధిలో చోటుచేసుకుంది. ఎస్సై చలిగంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం హుజూర్‌నగర్ పట్టణంలోని 6వ వార్డు పరిధిలో గల సుందరయ్య నగర్ కాలనీకి చెందిన మామిడి రాములమ్మ (74) అనే వృద్ధురాలు మంగళవారం రాత్రి దారుణ హత్యకు గురైనట్లు ఎస్సై తెలిపారు. కాగా, ఆమె మెడలో ఉన్న బంగారు ఆభరణాల కోసం హత్య చేసినట్లు అనుమానిస్తున్నామని, ఈ విషయంపై కాలనీవాసుల నుంచి వివరాలు సేకరిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ హత్య ఘటనపై వృద్ధురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, క్లూస్ టీంతో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...

విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



చందుర్తి మండలం లింగంపేట అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించి, నివాళులర్పించిన జిల్లా ఎస్పీ పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ, వారి కుటుంబ సభ్యులను ఎస్పీ మహేష్.బి.గితే పరామర్శ రాజన్నసిరిసిల్ల శాంతి భద్రతల పరిరక్షణకై విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ మహేష్.బి గితె పేర్కొన్నారు. జిల్లాలోని చందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులో ఉన్న పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే) నిర్వహించి, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులతో కలిసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోలీసులు"శోక్ శ్రస్త్" నిర్వహించి, మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన 154 మంది పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.....శాంతి భద్రతల పరిరక్షణకై సవాళ్లను ధీటుగా ఎదురించి, ప్రాణాలను సైతం త్యాగం చేసి, విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని పేర్కొన్నారు. జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 08 మందికి పైగా పోలీసులు అసువులు బాసారని, వారి త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని, పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, విధి నిర్వహణలో భాగంగా ఎన్నో జఠిలమైన సవాళ్లు ఎదురవుతున్నా అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామని అన్నారు. దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహార కాస్తున్న సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా దేశానికి చెందిన సైనికులు హతమార్చారని, అప్పటినుండి వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు, వారి యొక్క సమస్యలను ఎస్పీ ఆరా తీశారు. వారు విన్నవించిన సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందజేశారు. పోలీస్ అమరవీరులను స్మరిస్తూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు నుండి 31 తేదీ వరకు రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీ, క్యాండిల్ ర్యాలీ, రన్, ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు, ఫోటో, వీడియో పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సిఐ లు, ఆర్ఐ లు,ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

సంస్మరణ దినోత్సవంలో కలెక్టర్



మెదక్ విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని ×కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. బుధవారం అక్టోబర్ 21 పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మెదక్ ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, తో కలిసి ×కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొన్నారు. ముందుగా పోలీసు అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా... విధులను నిర్వహిస్తూ అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని కలెక్టర్ గుర్తు చేశారు. విరామం లేకుండా అనునిత్యం పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణే కాకుండా జిల్లా లో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో అలాగే.... అకాల వర్షం వచ్చినప్పుడు... ప్రకృతి విపత్తులు తలెత్తినప్పుడు తదితర సందర్భలల్లోప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ అధికారులు భాగస్వామ్యం అవుతున్నారన్నారు ప్రతి రోజు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ తమ ప్రాణాలను పణంగా పెట్టి ధైర్యంగా ముందుకు వెళ్లే పోలీస్ అధికారులు స్ఫూర్తిదయకమన్నారు పోలీస్ అమరుల త్యాగాలను వృధా కానివ్వకుండా, వారి స్ఫూర్తితో మరింత బాధ్యతాయుతంగా శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయం గా విధుల్లో నిమగ్నం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా లో శాంతిభద్రతలు నెలకొని ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారుప్రస్తుత సమాజంలో మారుతున్న నేర స్వరూపానికి అనుగుణంగా పోలీసులు సైతం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ... అతి తక్కువ వ్యవధిలో ఎంతో చాకచక్యంగా సైబర్ నేరాలను ఛేదిస్తూ, నేరస్థులను పట్టుకుంటున్నారన్నారు అమరవీరుల కుటుంబాలకు గిఫ్ట్ ప్యాక్ లు కలెక్టర్ ,ఎస్పీ అందించారువ్యాచారచన పోటీలలో ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీడీవి శ్రీనివాసరావు అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,సిఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు

దుద్యాల టీడీపీ కార్యకర్తల సమావేశం..

కొత్తపల్లి :: టీడీపీ ఎంపీటీసీలు ప్రాతకోట రమేష్ (దుద్యాల ఎంపీటీసీ 1), ఈరగాళ్ల రాజు (దుద్యాల ఎంపీటీసీ?2) ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామానికి చెందిన సుమారు 200 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.టీడీపీ సీనియర్ నాయకులు జి. మహమ్మద్ రఫీ, మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పలు అంశాలపై చర్చించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరుకావడంతో దుద్యాలలో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

హెడ్ కానిస్టేబుల్ జ్ఞాపకార్థం.. నిత్యావసర సరుకులు పంపిణీ..



తాడ్వాయి. ములుగు జిల్లా. అక్టోబర్ 21 (సూర్యోదయ వార్త. ములుగుప్రతినిధి)

– ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ 1996 లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ మావోయిస్టుల ఎన్కౌంటర్ లో మృతి చెందిన భూక్య భీమ్ సింగ్ జ్ఞాపకార్థం కుటుంబీకులు మై హోమ్ ఆర్గనైజేషన్ ఫౌండర్స్ ద్వారా 12 కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఎస్సై జగదీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. తన తండ్రి చివరిగా విధులు నిర్వహించిన మండల ప్రజలకు సాయం చేయడం సంతోషంగా ఉందని కుమారుడు రాజేష్ తెలిపారు.

- బెట్టింగ్ తో అప్పులు.. బంగారం కోసం హత్య..

ములుగు. అక్టోబర్ 21(సూర్యోదయవార్త. ములుగుప్రతినిధి)

ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న గుంటూరు పల్లెలో వృద్ధురాలు సమ్మక్క మృతి మిస్టరీ వీడింది. క్రికెట్ బెట్టింగ్ లో అప్పుల పాలైన అన్నం పల్లికి చెందిన యువకుడు పోరిక వరుణ్ వృద్ధురాలు మెడలో ఉన్న బంగారం కోసం హత్య చేసినట్టు తేలింది. హత్యకు ముందు ఆమెను బైక్ పై తీసుకు వెళ్తుండగా చూసినవారు పోలీసులకు సమాచారం అందించారు. నేరుగా ఇంటికి వెళ్లిన పోలీసులను చూసి భయపడ్డ నిందితుడు తప్పు ఒప్పుకొని లొంగిపోయినట్లు సమాచారం..





ఘనంగా జమ్మి పూజ

–కమాన్ పూర్ శ్రీ దుర్గా నవరాత్రి ఉత్సవాలు, విజయదశమి దసరా పండుగను పురస్కరించుకొని సింగరేణి ఆర్ జి–3 ఓసీ1 గనిలోని ఉద్యోగులందరూ బాగుండాలని, గనిలో ఎలాంటి ప్రమాదం జరగకుండా, అన్ని పనులు సక్రమంగా జరుగుతూ అధిక ఉత్పత్తి సాధించి, సింగరేణిలో అత్యున్నత పేరు సాధించాలని కోరుకుంటూ గని మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనవాయితీ ప్రకారం గని మేనేజర్ రావుల పాపయ్య , ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన శమీ పూజ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి – భాగ్యలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజ నిర్వహించి, ఉద్యోగులతో కలిసి జమ్మి ఆకును పంచుకుంటూ ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మైసమ్మ తల్లి కృపతో గనిలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ సకల ఆయురారోగ్యాలతో ప్రమాదరహిత ఉత్పత్తిని సాధించి, గనికి మంచి పేరు రావాలని వేడుకున్నారు.

పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

జామాబాద్, అక్టోబర్ 21 :



శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహరహం శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అన్నారు. విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ, అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు. పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో పోలీసులు అనునిత్యం నిమగ్నం అయి ఉంటారని అన్నారు. ఈ క్రమంలో ఎదురయ్యే అనేక సవాళ్లను తమ ప్రాణాలను పణంగా పెట్టి ధైర్యంగా ఎదుర్కొంటారని అన్నారు. ఈ నేపథ్యంలోనే గత సంవత్సరం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అసాంఘిక శక్తుల చేతిలో ప్రమోద్ కుమార్ అనే సీసీఎస్ కానిస్టేబుల్ వీర మరణం పొందారని ఆవేదన వ్యక్తం చేశారు. ముంబైలో తీవ్రవాదులు దాడి చేసిన సమయంలో వారిని ఎదుర్కొనేందుకు కానిస్టేబుల్ తుకారాం చూపిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా తప్పిపోయిన చిన్నారుల ఆచూకీ కనుగొని వారిని తల్లిదండ్రుల చెంతకు చేర్చడం, మహిళకు భద్రత కల్పించడం, అన్ని వర్గాల వారికి భరోసాగా నిలవడం వంటి విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. పోలీసు అమరుల కుటుంబాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఇందులో భాగంగానే కారుణ్య నియామకాల ప్రక్రియను వేగవంతం చేస్తామని అన్నారు. పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మాట్లాడుతూ, ఈ ఏడాది దేశవ్యాప్తంగా 154 మంది పోలీసులు అమరులయ్యారని అన్నారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో 1986 నుండి ఇప్పటివరకు 21 మంది పోలీసులు అసాంఘిక శక్తులతో పోరాడుతూ అసువులు బాశారని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా తమ కర్తవ్య నిర్వహణలో ఎల్లవేళలా పోలీసులు ముందంజలో నిలుస్తున్నారని అన్నారు. అమరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లవేళలా చేదోడువాదోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. ఇప్పటికే 11 మందికి ఇంటి స్థలాలు కేటాయించడం జరిగిందని, మిగతా పది కుటుంబాలకు వారు కోరిన మేరకు కామారెడ్డి, మాక్లూర్, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో స్థలాలు కేటాయించేలా రెవెన్యూ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. అమరులైన పోలీసుల ప్రతి కుటుంబానికి స్థలం లభించే వరకు పట్టుదలతో పర్యవేక్షిస్తామని అన్నారు. అమరుల కుటుంబాలు తమ సాధకబాధకాలు తెలియజేసేందుకు వరుసలో వేచి ఉండాల్సిన అవసరం లేకుండా కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక అధికారిని నియమిస్తామని తెలిపారు. అంతేకాకుండా స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు అమరుల కుటుంబాలను స్వయంగా కలిసి వారి అవసరాలను గుర్తిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబీకులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ఏ.సి.పి (ఎ.ఆర్) కృష్ణ, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, సిసిఎస్, ట్రాఫిక్, సి.టి.సి ఏసీపీలు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, సీఐలు, ఎస్.ఐలు, పోలీసు సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

పండుగ పూట గొడ్డుకారంతో భోజనం

నాగర్‌కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె తొమ్మిదో రోజుకు చేరుకుంది. కరీ పండుగ రోజున కూడా ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆందోళన కొనసాగించారు. ఇందులో భాగంగా మౌనదీక్ష చేపట్టి, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మధ్యాహ్న భోజన సమయంలో గొడ్డుకారంతో భోజనం చేస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఎం జేఏసీ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దామగట్ల కుమార్ మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ ఎలాంటి షరతులు లేకుండా క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి పండుగలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటుండగా, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు మాత్రం ఉద్యోగ భద్రత, భవిష్యత్తుపై ఆందోళనతో పండుగను నిరాశతో గడపాల్సి వస్తోందని దామగట్ల కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల కుటుంబాలు కూడా ఈ పరిస్థితుల వల్ల మానసిక ఆవేదనకు గురవుతున్నాయని పేర్కొన్నారు. పండుగ రోజున కూడా నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి రావడం ఉద్యోగుల సమస్యల తీవ్రతను తెలియజేస్తోందన్నారు. ప్రభుత్వం ఇకనైనా మౌనం వీడి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు న్యాయం చేయాలని దామగట్ల కుమార్ విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్లుగా ప్రజారోగ్య సేవల్లో భాగస్వాములవుతున్న ఉద్యోగుల సేవలను గుర్తించి, వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ ఎలాంటి షరతులు లేకుండా క్రమబద్ధీకరించి, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి డిమాండ్లను పరిష్కరించే వరకు ప్రజా స్వామ్య బద్ధంగా పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు: ఎన్‌హెచ్‌ఎం జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

తక్కల్ల పల్లి హై స్కూల్‌లో సరస్వతి విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ



జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని తక్కలపల్లి గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి, ప్రముఖ వ్యాపారి కటకం సత్యనారాయణ తను చదువుకున్న తకలపల్లి గ్రామంలోని ప్రభుత్వ జడ్పీ హైస్కూల్ లో శ్రీ సరస్వతి మాత విగ్రహం నెలకొల్పేందుకు గాను విజయదశమి సందర్భంగా భూమి పూజ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తన వంతు చదువుల మాత శ్రీ సరస్వతి ఆలయం నిర్మాణ పనులను పూర్తిచేసి వచ్చే వసంత పంచమి రోజు ప్రారంభిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీకట్ల లత , జెడ్ పి హై స్కూల్ హెడ్మాస్టర్, ప్రముఖ న్యాయవాది ముద్ గంటి జనార్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సత్యం రెడ్డి, హనుమంత రెడ్డి , దండు అశోక్ , పాలకుర్తి లక్ష్మణ్, రంజిత్ పాల్గొన్నారు.

ఖిల్లా రామాలయానికి రోప్ వే మంజూరు



- తొందర్లో డీపీఆర్ సిద్ధం
- నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం
- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

సూర్యనారాయణ

నిజామాబాద్ అక్టోబర్ 21

ఎంతో ఘన చరిత్ర కలిగిన ఇందూరు ఖిల్లా రామాలయానికి రోప్ వే మంజూరైనట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చత్రపతి శివాజీ గురువు సమర్థ రామదాసు నిర్మించిన చారిత్రాత్మక కట్టడం ఖిల్లా రామాలయం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దాశరథి కృష్ణమాచార్యులు జైలు శిక్షణ అనుభవిస్తూ "తెలంగాణ నాకోటి రతనాల వీణ " అని రాసిన గొప్ప చరిత్ర కలిగిన ఖిల్లా రామాలయానికి రోప్ వే మంజూరు కావడం సంతోషకరమన్నారు. పర్యాటక స్థలంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. సుమారు రూ. 35 కోట్ల నిధులతో రోప్ వే నిర్మాణం కానుందని, ఇందుకోసం డీపీఆర్ సిద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో పాలించిన పాలకులు రామాలయ అభివృద్ధిని మరిచారన్నారు. మోదీ ప్రభుత్వం చారిత్రక కట్టడాలపై ప్రత్యేక దృష్టి వహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగానే పర్వతమాల పథకానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసి ఖిల్లా రామాలయ అభివృద్ధి కొరకు గతంలో కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. దీంతో రోప్ వే మంజూరైనట్లు స్పష్టం చేశారు. కేంద్రమంత్రి నితిన్ ఘట్కరీతోపాటు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఖిల్లా రామాలయ అభివృద్ధి పై అనేక సార్లు లేఖలు అందజేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రోడ్లు భవనాల శాఖ అధికారులను, రోప్ వే కంపెనీ ప్రతినిధులను పంపడం సంతోషకరమన్నారు. అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన పనులపై కూడా అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఒక్కటి కూడా రాని నియోజకవర్గం ఇందూరు ఒకటేనని చెప్పారు. సమస్యను మంత్రి పొంగిలేటి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. దీంతో ఇటీవల అర్బన్ లోని సౌత్ మండల అర్హులకు ఇళ్లను కేటాయించాలని గుర్తు చేశారు. అలాగే స్థలం లేని వారికి హైదరాబాద్ మాదిరిగా టవర్లు నిర్మించి ఇవ్వాలని చెప్పినట్లు తెలిపారు. ప్రధానంగా స్పెషల్ ఫండ్ కోసం ప్రభుత్వానికి అనేకసార్లు లీగల్ రాసిన స్పందించడం లేదన్నారు. చివరికి పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయిందన్నారు. స్పెషల్ ఫండ్ కేటాయిస్తే నియోజకవర్గ అభివృద్ధి సులువుగా అవుతుందని తెలిపారు. ఇందూరులో కాషాయ జెండా గెలుపును ఓర్చుకోలేక నిధులు విడుదల చేయడం లేదని విమర్శించారు. అవసరపు మాటలు మాట్లాడటమే తప్ప అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ఆలోచించడం లేదన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు ఎర్రం సుధీర్, జగదీష్ కులకర్ణి, మఠం పవన్, రాము, విజయ మల్లేష్ యాదవ్, ప్రసూన శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి మురళి, సుమిత్ర కిషోర్, బంటు ప్రీతి ప్రవీణ్, మహిళా మోర్చ అధ్యక్షురాలు వనిత, యువ మోర్చ అధ్యక్షుడు వంశీ, యువ మోర్చ రాష్ట్ర సహ కోశాధికారి విజయ్, ఎస్సీ మోర్చ పురుషోత్తం, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

విషాదంలోనూ వెలుగుల దానం

- సాంబయ్య నేత్రాలతో ఇద్దరికి చూపు
- కుటుంబ సభ్యుల ఉదారతతో నేత్రదానం

సదాశయ ఫౌండేషన్ చొరవతో

హైదరాబాద్‌కు నేత్రాల తరలింపు



విషాదంలోనూ మానవత్వాన్ని చాటుతూ వైనాల సాంబయ్య కుటుంబ సభ్యులు ఆదర్శంగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయమార్కెట్ కమిటీ ఛైర్మన్ వైనాల రాజు తండ్రి, రిటైర్డ్ సింగరేణి కార్మికుడు వైనాల సాంబయ్య (72) మృతి చెందగా.. ఆయన నేత్రాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకొచ్చారు. దీంతో చూపునకు దూరమైన మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపే అవకాశం కలిగింది. బుధవారం సాంబయ్య మృతి చెందడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. అయినప్పటికీ, సదాశయ ఫౌండేషన్ సూచన మేరకు ఆయన నేత్రాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు అంగీకరించారు. మృతుని కొడుకులు, కోడళ్ళు వ్యవసాయమార్కెట్ కమిటీ ఛైర్మన్ వైనాల రాజు?అనిత, వైనాల వినోద్?సుమాంజలి, కూతురు, అల్లుడు జంగా లావణ్య ? సతీష్, మనుమలు రుద్ర మహంతి, హార్థిక్ జస్వంత్, మనుమరాండ్లు హారిక ప్రియదర్శిని, ఆత్రిక అంగీకారంతో నేత్రదానం ప్రక్రియ చేపట్టారు. వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ మిల్కూరి చందు నేత్రాలను సేకరించి సకాలంలో హైదరాబాద్‌కు తరలించారు. పలువురి అభినందనలుఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ సభ్యులు సొప్పరి సంతోష్, జబ్బార్ ఖాన్, ఉపసర్పంచి చొప్పరి శేఖర్, గడ్డం మధునయ్య, బున తిరుపతి, మద్దూరి ఓదెలు, మారవేణ ముత్యాలు, అనావేన సదయ్య, బండి శంకర్, ఇరుగురాళ్ల కుమార్, దాసరి వెంకటస్వామి, గోనె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. విషాద సమయంలోనూ నేత్రదానానికి ముందుకొచ్చిన కుటుంబ సభ్యులను కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ ఛైర్మన్ సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లబెల్లి శంకర్, సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు నూక రమేష్, లగిశెట్టి చంద్రమౌళి, అనంతరాములు, భీష్మాచారి, కే.ఎస్.వాసు, ప్రవీణ్, ధీటి వెంకటస్వామి, రాజమౌళి తదితరులు అభినందించారు. సాంబయ్య మృతిపట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఆస్ట్రేలియాలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ వైస్ చైర్మన్ డా. సి. హెచ్. ప్రీతి రెడ్డి హాజరు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ఆస్ట్రేలియాలో ఘనంగా జరిగింది. నిర్వాహకుల సమాచారం ప్రకారం, ఈ వేడుకల్లో సుమారు 8,000 నుంచి 10,000 మంది పాల్గొన్నారు. మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ వైస్ చైర్మన్ డా. చి. ప్రీతి రెడ్డి ఈ వేడుకలకు హాజరుకావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాధారణంగా సుమారు 2,000 మంది పాల్గొనే ఈ వేడుకలకు ఈసారి భారీ సంఖ్యలో ప్రజలు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. విదేశీ గడ్డపై తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబిం బించేలా న



స్ప్రింటర్ సిమ్రన్ శర్మకు
రెండో గోల్డ్ మెడల్

నగోయా: స్ప్రింటర్ సిమ్రన్ శర్మ.. ఏషియన్ పారా గేమ్స్‌లో చరిత్ర సృష్టించింది. 100మీటర్ల టీ12 ఈవెంట్‌లో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నది. సిమ్రన్ కేవలం 12.02 సెకన్లలో టార్గెట్‌ను ఫినిష్ చేసింది. ప్రస్తుత ఏషియన్ గేమ్స్‌లో సిమ్రన్‌కు ఇది రెండో గోల్డ్ మెడల్. మంగళవారం 200మీటర్ల టీ12 స్ప్రింట్ ఈవెంట్‌లోనూ సిమ్రన్‌కు స్వర్ణం దక్కిన విషయం తెలిసిందే. పారిస్‌లో జరిగిన పారాఒలింపిక్స్‌లో 100 మీటర్ల ఈవెంట్‌లో స్ప్రింటర్ సిమ్రన్ శర్మ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్న విషయం తెలిసిందే.

ఇవాళ జరిగిన ఈవెంట్‌లో ఇరానీ అథ్లెట్ హుజర్ సఫర్‌జాదే కన్నా బెటర్‌గా పర్ఫార్మ్ చేసింది. ఇరానీ అథ్లెట్ 12.30 సెకన్లలో టార్గెట్ ఫినిష్ చేసింది. ఇండోనేషియాకు చెందిన నీ పుత్రి 12.51 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నది. పారిస్ పారాలింపిక్స్‌లో కాంస్యం గెలిచిన సిమ్రన్ ప్రస్తుతం కొత్త ట్రైనర్ శివం వద్ద శిక్షణ పొందుతోంది. డోపింగ్ ఉల్లంఘన కేసులో మాజీ కోచ్ ఉమర్ సైఫీని బ్యాన్ చేసిన విషయం తెలిసిందే.

2023లో హాంగ్‌జూలో జరిగిన ఏషియన్ పారా గేమ్స్‌లో సిమ్రన్ రెండు ఈవెంట్లలోనూ సిల్వర్ పతకాలు గెలిచింది. కంటిచూపుతో బాధపడేవారు టీ12 కేటగిరీలో పోటీపడుతుంటారు.

తుది జట్టులో వైభవ్ సూర్యవంశీకి
చోటు దక్కడం కష్టమే: శ్రేయాస్ అయ్యర్



క్రైస్ట్‌చర్చ్: న్యూజిలాండ్‌తో గురువారం నుంచి అయిదు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభంకానున్నది. దీని కోసం భారత బృందం క్రైస్ట్‌చర్చ్ చేరుకున్నది. అయితే ఈ సిరీస్‌లో యువ డాషింగ్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ తుది జట్టులో స్థానం సంపాదించే అవకాశాలు అనుమానంగా ఉన్నాయి. దీనిపై టీ20 కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ క్లారిటీ ఇచ్చాడు. ప్రస్తుతం భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారని, ఆ ఇద్దరి జోడీ చెలరేగి ఆడుతోందని, ఇలాంటి సమయంలో వైభవ్ సూర్యవంశీకి చోటు దక్కడం కష్టమే అవుతుందని కెప్టెన్ శ్రేయాస్ తెలిపారు. ఇటీవల ఇంగ్లండ్, ఐర్లాండ్‌తో జరిగిన సిరీస్‌కు కూడా సూర్యవంశీని ఎంపిక చేశారు. కానీ గత 21 మ్యాచుల్లో అతను కేవలం 8 మ్యాచుల్లో మాత్రమే ఆడాడు.

గత 21 మ్యాచుల్లో అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ ఇద్దరూ రెగ్యులర్ ఓపెనర్లుగా రాణిస్తున్నారు. ఈ ఏడాది ఆరంభంలో ఇండియా వరల్డ్‌కప్ గెలవడంలో ఈ టీ20 బ్యాటర్లు కీలక పాత్ర పోషించారు. సూర్యవంశీ లాంటి ట్యాలెంట్ ప్లేయర్లు డ్రెస్సింగ్ రూమ్ వద్ద గదపడం చాలా ముఖ్యమైన అంశం అవుతుందని, అతనికి అది సంతోషాన్ని ఇస్తుందని అయ్యర్ అన్నారు. అతను చాలా చిన్న వయస్కుడు అని, అవకాశాలు రావడానికి అతనికి ఇంకా చాల సమయం ఉందని, ప్రస్తుతం అతను నేరుగా జట్టులోకి రాలేదని, ఎందుకంటే మన ఓపెనర్లు నిలకడగా రాణిస్తున్నారని, వాళ్లు వరల్డ్‌కప్ గెలిచి పెట్టారని కూడా శ్రేయాస్ తెలిపారు.

ఏషియన్ గేమ్స్‌లో మాత్రం సూర్యవంశీ బ్యాటింగ్ చేశాడు. దీని వల్ల ఆ టోర్నీలో శాంసన్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేయాల్సి వచ్చింది. విదేశీ పిచ్‌లు, పరిస్థితులకు అలవాటుపడేందుకు ఇలాంటి టూర్లు సూర్యవంశీకి ఉపయోగపడుతాయని అయ్యర్ అన్నారు. అతను మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లినప్పుడు, ఆ పరిస్థితుల్లో ఎలా ఇలాంటి పిచ్‌లపై ఆడాలో అతనికి అనుభవం వస్తుందన్నాడు.

మెన్స్ షాట్‌పుట్‌లో
సచిన్‌కు గోల్డ్..

భారత్ పోడియం స్వీప్



నగోయా: ఏషియన్ పారా గేమ్స్‌లో భారత్ విజృంభిస్తోంది. మెన్స్ షాట్‌పుట్ ఎఫ్46 ఈవెంట్‌లో ఇండియా పోడియం స్వీప్ చేసింది. ఆ ఈవెంట్‌కు చెందిన మూడు మెడల్స్ ఇండియన్ అథ్లెట్లకే దక్కాయి. మెన్స్ షాట్‌పుట్‌లో సచిన్ ఖిలారి, మొహమ్మద్ యాసిర్, పర్వీన్ .. వరుసగా స్వర్ణ, రజత, కాంస్య పతకాలను గెలుచుకున్నారు. పారాలింపిక్ మెడలిస్ట్ సచిన్.. ఏషియన్ గేమ్స్‌లో కొత్త రికార్డు క్రియేట్ చేశారు. షాట్‌పుట్‌ను 15.87 మీటర్ల దూరం విసిరి గేమ్స్‌లో కొత్త రికార్డును స్థాపించాడు. యాసిర్ 15.06 మీటర్లు, పర్వీన్ 14.94 మీటర్ల దూరం విసిరారు. పారిస్ పారాలింపిక్స్‌లో ఖిలారి సిల్వర్ మెడల్ గెలిచాడు. అయితే చైనాలో జరిగిన గత ఏషియన్ గేమ్స్‌లో గోల్డ్ కొట్టిన సచిన్ ఈసారి ఆ మెడల్‌ను డిఫెండ్ చేసుకున్నాడు. ఆరవ, ఏడవ అటెంప్ట్‌లో సచిన్ 15.87మీటర్ల దూరం విసిరి గేమ్స్ రికార్డు క్రియేట్ చేశాడు.

మూడో రోజు కూడా ఇండియాకు పతకాల పంట పండుతోంది. ప్రస్తుతం భారత బృందం పతకాల పట్టికలో అయిదో స్థానంలో నిలిచింది. ఇప్పటి వరకు ఇండియాకు 47 మెడల్స్ దక్కాయి. దీంట్లో 12 స్వర్ణాలు, 17 రజతాలు, 18 కాంస్య పతకాలు ఉన్నాయి.



బిజినెస్ Business

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో
రహస్యాల లీక్..

ఇద్దరు కీలక అధికారులపై విచారణ!

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో ఇద్దరు సీనియర్ అధికారులపై విచారణ

రహస్య వ్యాపార సమాచారం బయటకు చేరవేసినట్లు అనుమానాలు

సమాచారం దుర్వినియోగంపై కొనసాగుతోన్న దర్యాప్తు

విచారణ వివరాలను ఉన్నతాధికారులకు ఇప్పటికే వెల్లడి

విచారణ పూర్తయ్యాక చర్యలు తీసుకుంటామని బ్యాంకు ప్రకటన



న్యూఢిల్లీ: దేశంలోనే అతిపెద్ద ప్రైవేటు బ్యాంకుల్లో ఒకటైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో కీలక సమాచారం బయటకు వెళ్లినట్లు అంతర్గత విచారణలో వెల్లడైంది. బ్యాంకుకు చెందిన ఇద్దరు సీనియర్ అధికారులు వ్యాపార వ్యూహాలు, మార్కెట్‌పై ప్రభావం చూపగల సమాచారాన్ని బయటి వ్యక్తులకు చేరవేసినట్లు దర్యాప్తులో ఆధారాలు లభించాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ వ్యవహారంపై విచారణ ఇంకా కొనసాగుతోంది. బ్యాంకులోని కొన్ని కీలక విభాగాలకు బాధ్యత వహిస్తున్న ఈ అధికారులపై అనుమానాలు రావడంతో అంతర్గత విచారణ ప్రారంభించారు. సమాచారం దుర్వినియోగమైందా? దాని వల్ల బ్యాంకుకు లేదా మార్కెట్‌కు ఏమైనా నష్టం జరిగిందా? అనే అంశాలపై పరిశీలిస్తున్నారు. విచారణలో గుర్తించిన విషయాలను ఉన్నతాధికారులతో పాటు బోర్డులోని కొందరు సభ్యులకు ఈ ఏడాది ప్రారంభంలోనే తెలియజేసినట్లు సమాచారం. సంబంధిత అధికారులకు కూడా విచారణ వివరాలు అధికారికంగా తెలిపినట్లు తెలుస్తోంది.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ప్రతినిధి అంతర్గత విచారణ జరుగుతున్న విషయాన్ని ధ్రువీకరించారు. అయితే, విచారణలో వెల్లడైన అంశాలు, ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల వివరాలపై స్పందించలేదు. విచారణ పూర్తయ్యాక వెల్లడయ్యే అంశాల ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నైతిక విలువలు, పాలనా ప్రమాణాల విషయంలో రాజీ పడబోమని బ్యాంకు స్పష్టం చేసింది. ఈ పరిణామం బ్యాంకుకు కీలకమైన సమయంలో చోటుచేసుకుంది. ఈ నెల 27న అనూప్ బాగ్చీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సీఈఓగా బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రత్యర్థి ఐసీఐసీఐ గ్రూపులో సుదీర్ఘ అనుభవం ఉన్న ఆయనకు ఈ పరిణామాలు సవాలుగా మారే అవకాశముంది. ఇటీవల బ్యాంకులో ఉన్నతస్థాయి మార్పులు కూడా చోటుచేసుకున్నాయి. మార్చిలో అప్పటి ఛైర్మన్ చక్రవర్తి వ్యక్తిగత విలువలకు, బ్యాంకులోని కొన్ని విధానాలకు మధ్య విభేదాలున్నాయని పేర్కొంటూ రాజీనామా చేశారు. అయితే, ఆందోళనలకు ఆధారాలు లేవని బ్యాంకు నియమించిన స్వతంత్ర న్యాయ సమీక్ష తెలిపింది. ప్రస్తుత సీఈఓ శశిధర్ జగదీశన్ మరోసారి పదవిలో కొనసాగేందుకు ఆసక్తి చూపలేదు. డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ కైజాద్ భరూచా కూడా డిసెంబరు చివర్లో వైదొలగాలని నిర్ణయించుకున్నారు.

వరుసగా రెండో రోజూ
నష్టాల్లో స్టాక్ మార్కెట్లు..

2 శాతానికి పైగా పడిపోయిన స్మాల్‌క్యాప్ షేర్లు

143.21 పాయింట్లు తగ్గి 73,709.69 వద్ద ముగిసిన సెన్సెక్స్

77.60 పాయింట్లు పతనమై 22,811.35కు చేరిన నిఫ్టీ

నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.37 శాతం క్షీణత

మిడ్‌క్యాప్ సూచీ 1.58 శాతం నష్టం

ఆటో, మెటల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి, ఐటీ రంగం మెరుగైన పనితీరు



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ నష్టాలతో ముగిశాయి. ఆటో, మెటల్ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి, కొన్ని భారీ కంపెనీల షేర్ల పతనం సూచీలను కిందకు లాగాయి. ప్రధాన సూచీలతో పోలిస్తే మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలో నష్టాలు ఎక్కువగా నమోదయ్యాయి.

బుధవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 143.21 పాయింట్లు నష్టపోయి 73,709.69 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 77.60 పాయింట్లు తగ్గి 22,811.35 వద్ద ముగిసింది. నిఫ్టీలో బజాజ్ ఫైనాన్స్, బీఎస్ఈ లిమిటెడ్, ఎటర్నల్ షేర్లు అత్యధికంగా నష్టపోయిన వాటిలో నిలిచాయి.

విస్తృత మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి మరింత ఎక్కువగా కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 1.58 శాతం పడిపోగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.37 శాతం క్షీణించింది. రంగాలవారీగా చూస్తే కెమికల్స్, కన్జ్యూమర్ డ్యూరబుల్స్, మెటల్ సూచీలు ఎక్కువగా నష్టపోయాయి. ఐటీ రంగం మాత్రం ఇతర రంగాలతో పోలిస్తే మెరుగైన పనితీరు కనబరిచి లాభాల్లో నిలిచింది.

మార్కెట్లలో స్వల్పకాలిక దిశపై విశ్లేషకులు అప్రమత్తత వ్యక్తం చేశారు. నిఫ్టీ 23,000 పాయింట్ల స్థాయిని నిలకడగా దాటితేనే స్వల్పకాలిక పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ స్థాయిని తిరిగి అందుకోలేకపోతే మరింత పతనం ఉండొచ్చని హెచ్చరించారు. దిగువన 22,650-22,600 పాయింట్ల పరిధిని తక్షణ మద్దతు స్థాయిగా, ఆ తర్వాత 22,300 పాయింట్లను కీలక స్థాయిగా గుర్తించారు. 22,600 కంటే దిగువకు పడిపోతే అమ్మకాల ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉందన్నారు.

కంపెనీల ఆర్థిక ఫలితాలు, వాణిజ్య చర్చల్లో పురోగతి, విదేశీ పెట్టుబడుల ప్రవాహం మార్కెట్ తదుపరి దిశను ప్రభావితం చేయనున్నాయని విశ్లేషకులు తెలిపారు. ముడి చమురు ధరలు, అంతర్జాతీయ బాండ్ల రాబడులు, కరెన్సీ విలువల్లో ఒడుదొడుకులు తగ్గడం కూడా మార్కెట్ స్థిరత్వానికి కీలకమని పేర్కొన్నారు.

జియో ప్లాట్‌ఫామ్స్ మెగా ఐపీవో..

నిమిషాల్లోనే పూర్తి సబ్‌స్క్రైబ్..

3 రెట్లు బుక్ అయిన క్యూఐబీ



ముంబై: జియో ప్లాట్‌ఫామ్స్ మెగా ఐపీవోకు మదుపర్ల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఐపీవో ప్రారంభం అయిన నిమిషాల్లోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్ పూరైంది. దాదాపు 100 నిమిషాల్లోనే వంద శాతం సబ్‌స్క్రైబ్ అయింది. అది కూడా 1.65 రెట్లు. ఇక సంస్థ ఉద్యోగుల కోసం కేటాయించిన ఎంప్లాయ్ కోటా కూడా మొదటి రోజే పూర్తిగా వందశాతం సబ్‌స్క్రిప్షన్ పూర్తి చేసుకుంది.

ఇదే సమయంలో క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ బయ్యర్స్ (క్యూఐబీ) కూడా మూడు రెట్లు సబ్‌స్క్రైబ్ పూరైంది. ఎన్ఎస్ఈ డాటా ప్రకారం క్యూఐబీ 3.77 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. నాన్ ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కోసం 30 శాతం కోటా కేటాయించగా సబ్‌స్క్రిప్షన్ పూరైంది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కేటాయించిన 27 శాతం కోటా సబ్‌స్క్రిప్షన్ పూరైంది. 19,75,25,934 షేర్లకుగాను 23,27,13,888 బిడ్లు దాఖలయ్యాయి. మెగా ఐపీవోల్లో అత్యంత వేగంగా సబ్‌స్క్రిప్షన్ పూర్తి చేసుకున్న ఇష్యూగా జియో ప్లాట్‌ఫామ్స్ నిలిచింది. ఇంతకుముందు ఇలాంటి మెగా ఐపీవోల్లో బజాజ్ ఫైనాన్స్ మొదటి రోజు మధ్యాహ్నం 2.00 గంటల వరకు సబ్‌స్క్రిప్షన్ పూరైంది. ఆ తర్వాత ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియాలో తొలిరోజు పూర్తయ్యే సరికి సబ్‌స్క్రిప్షన్ పూర్తి చేసుకుంది. ఈ రోజు మొదలైన జియో ఐపీవో గడువు అక్టోబర్ 23 వరకు ఉంది. దీని ద్వారా రూ.30,213 కోట్లు సమీకరించుకోవాలి అనుకుంది. ఇంతకుముందు అతిపెద్ద మెగా ఐపీవో హ్యూండాయ్ మోటార్ ఇండియా సంస్థ 2024లో రూ. 27,870 కోట్లు సమీకరించింది. జియో ప్లాట్‌ఫామ్స్ మెగా ఐపీవోపై సంస్థ ఎండీ ఆకాశ్ అంబానీ స్పందించారు. ఈ రోజు జియో ఒక కొత్త అధ్యాయంలోకి అడుగుపెడుతోందని ఆయన అన్నారు.